# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: సాయి కృష్ణ, సంపుటి : 01 సంచిక - 223 పేజీలు - 6 శుక్రవారం 05 జూలై 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## బొగ్గు బ్లాకులు సింగరేణికే

# కేటాయించాలి..

- హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి..
- తెలంగాణకు 25లక్షల ఇళ్లు మంజూరు చేయండి..
- రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు కేటాయించండి..
- విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి..
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**తొలి అక్షరం/హైదరాబాద్/ఢిల్లీ,జూలై 4:** సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయిం చాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌-సీసీఎల్)లో తెలంగాణ ప్రభు త్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్న విషయాన్ని ప్రధాని మోదీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు.గనులు, ఖనిజాభివృద్ధి నియం త్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటి ని కేటాయించాలని ప్రధానికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రి మోదీతో చర్చించారు. ప్రధానమంత్రి మోదీతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు.2010లో నాటి యూపీఏ ప్రభు త్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



## తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం: రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్/న్యూఢిల్లీ,జూలై 4:** తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం అయిందని, ఇక ఆ పార్టీ టార్చిలైట్ వేసి వెతికినా కనిపించదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఢిల్లీలో నేడు ఉప ముఖ్యమంత్రి భట్టితో కలసి మీడియాతో మాట్లాడుతూ, ఆ పార్టీ పుట్టిన 25 ఏళ్లలో ఇంతటి దీనావస్థలో ఎప్పుడూ లేదన్నారు. ఇక బీఆర్ఎస్ గత చరిత్రే భవిష్యత్తు లేదని జోస్యం చెప్పారు. కెసిఆర్ ఏదో మాట్లాడుతుంటాదరని, ఆలా ఆయన తృప్తి పడ్డాల్సేదేనని అన్నారు.ఇక బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఇంకా ప్రేమ తగ్గినట్లుగా లేదని ఎద్దేవా చేశారు. అసలు కేసీఆర్ పట్ల బీజేపీ నేతలు, ఈటలకు సానుభూతి ఎందుకో చెప్పాలన్నారు. ఈటల ఇప్పటికీ కేసీఆర్‌నే తన నాయకుడిగా అనుకుంటున్నట్లుగా ఉన్నారని చురక అంటించారు. బీజేపీ నేతలు ఫిరాయింపులపై మాట్లాడటం విడ్డూరమన్నారు. 11 రాష్ట్రాల్లో బీజేపీ ఎంతోమందిని చేర్చుకొని అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో చెప్పాలన్నారు.తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని తాము ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి కోరినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర పెద్దలను కలిశామన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని ఆ తర్వాత కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు కలిసి పని చేయాలన్నారు.

వివరాలు 2లో



## సోయిలేని తనంతోనే మొదటి నుంచి

# తెలంగాణ ఆగం..

## ఉమ్మడి రాష్ట్రంలోని దుర్భర పరిస్థితుల వివరణ

**తొలి అక్షరం/సిద్దిపేట,జూలై 4:** తెలంగాణకు న్యాయంగా దక్కవలసిన నదీ జలాల వాటాను సాధించుకోవడంలో ఉమ్మడి రాష్ట్రంలో నాటి ఆంధ్రా నాయకత్వ స్వార్థంతో పాటు, తెలంగాణ నాయకత్వం అనుసరించిన నిర్లక్ష్య ధోరణి సోయిలేని తనం ప్రధాన కారణాలుగా మారి తెలంగాణ రైతాంగానికి దశాబ్దాల పాటు నష్టాన్ని కలిగించిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.విద్యుత్, వ్యవసాయ రంగంలో తెలంగాణకు ఉద్దేశపూరిత ద్రోహాలను పసిగట్టడంలో నాటి తెలంగాణ నాయకత్వ చైతన్య రాహిత్యం రైతాంగానికి తీరని శాపంగా మారిందని, అటువంటి సంక్లిష్ట పరిస్థిలోంచి తెలంగాణ సమస్యలను అర్థం చేసుకొని కవులు కళాకారులు మేధావుల సాహిత్య సాంస్కృతిక ప్రక్రియ ఒకవైపు టిఆర్ఎస్ రాజకీయ ప్రక్రియ మరోవైపు జమిలిగా సాగి భావజాల వ్యాప్తి చేస్తూ ప్రజలకు అర్థం చేయించి ఉద్యమాన్ని నడిపించి తెలంగాణ సాధించగలిగామని కేసీఆర్ వివరించారు.స్వరాష్ట్ర సాధన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన నష్టాలను సరిదిద్దుకుంటూ.. ఒక్కొక్కటిగా సవరించుకుంటూ తెలంగాణ అస్తిత్వ గరిమను నిలుపుకుంటూ దేశానికే ఆదర్శవంతమైన ప్రగతిని అందించడానికి పదేండ్ల పాలనాకాలాన్ని ప్రణాళికా బద్ధంగా సద్వినియోగం చేసుకున్నామన్నారు. ఎంతో సహనంతో దార్శనికతతో శాంతియుత పంథాలో చాతుర్యంతో ఉద్యమకాలం నుంచి నిన్నటిదాకా సాగిన రెండున్నర దశాబ్దాల ఈ మొత్తం ప్రక్రియను రాగద్వేషాలకు అతీతంగా తెలంగాణ ఆత్మతో లోతుగా అర్థం చేసుకుంటూ సూక్ష్మ దృష్టితో పరిశీలించినప్పుడు మాత్రమే బోధపడుతుందని కేసీఆర్ వివరించారు.కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రజా వాగ్గేయకారుడు ఎంఎల్సీ గోరేటి వెంకన్న గురువారం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి కవిత్వ పుస్తకాలను కేసీఆర్ కి అందజేశారు. అనంతరం సాగిన ఇష్టాగోష్టి సమావేశంలో తెలంగాణ సాహిత్యం సంస్కృతి రాజకీయాలు తదితర అంశాలపై చర్చించారు. ప్రపంచ నాయకత్వానికి దీటుగా శాంతియుత పద్ధతిలో కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం సాగిందని, దేశానికే ఆదర్శంగా పదేండ్ల కేసీఆర్ పాలన సాగిందని గోరెటి వెంకన్న తనదైన సాహిత్య శైలిలో వివరించారు. అదే సందర్భంలో సీనియర్ జర్నలిస్టు వర్దెల్లి వెంకన్న తన పిట్ట వాలిన చెట్టు' పుస్తకాన్ని కేసీఆర్‌కు అందించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని పరిశీలించిన కేసీఆర్ వర్దెల్లిని అభినందించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులున్నారు.

## ఝార్ఖండ్ సిఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం



**తొలి అక్షరం/ఝార్ఖండ్,జూలై 4:** ఝార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు. గురువారం రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్, హేమంత్ సోరెన్ చేత ప్రమాణం చేయించారు. భూకుంభకోణం కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది జనవరిలో హేమంత్ సోరెన్ ను ఇడి అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అరెస్టుకు ముందు ఆయన.. సిఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో చంపయీ సోరెన్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన విడుదల అయ్యారు. 5 నెలలుగా జైలులో ఉన్న హేమంత్ సోరెన్.. మళ్లీ ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణం చేశారు.

## రాజకీయాలకు విరమణ ఉండదు...

2లో



## నీట్ రద్దు చేయొద్దు.. సుప్రీంకోర్టుకు ర్యాంకర్ల వినతి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 4:** నీట్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను దుమారం రేపింది. గత కొద్ది రోజులుగా ఈ వ్యవహారంతో అట్టుడుకుతోంది. పరీక్ష రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళనలు, నిరసనలు చేపడుతున్నారు.ఇలాంటి తరుణంలో ర్యాంకర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయొద్దంటూ విజ్ఞప్తి చేశారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతో పాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరుతూ 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతో పాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది.

# టీవైజెఎఫ్ సభ్యులకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతానికి ఫీజులు

- టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సంజీవ్ సైదులు),జూలై4: మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి వైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీటింగ్లో ఆయన మాట్లాడుతూ...టివైజెఎఫ్ సభ్యులు ఉద్యమం చేయడం ద్వారా ఈ సంస్థలో సభ్యత్వం ఉన్న పాత్రికేయులకు ప్రైవేట్ స్కూళ్లలో కేవలం 50% ఫీజులతో చదువుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయించారు.కార్పొరేట్ సంస్థలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే టివైజెఎఫ్ ఆధ్వర్యంలో ఫీజుల పైన ఉద్యమం చేసి 50 శాతం ఫీజుకు సభ్యులకు తీసుకునే విధంగా ఉత్తర్వు లు జారీ చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో టివైజెఎఫ్ సభ్యులకు కార్పస్ పండు ఏర్పాటు చేసి ఎటువంటి వడ్డీలు లేకుండా లక్ష నుండి సుమారు రెండు లక్షల వరకు రుణాలు,ఇళ్ల స్థలాలు,అక్కడేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని అన్నారు.అదేవిధంగా టీవైజెఎఫ్ సభ్యులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తానని తెలిపారు.పదివేల మంది సభ్యులతో దూసుకుపోతున్న టీవైజెఎఫ్ సంస్థ నుండి నికార్సైన అయినా వార్తాపత్రికను ఏర్పాటుచేసి నెలసరి వేతనం ఇస్తానని తనువుల జితేందర్రావు పేర్కొన్నారు. టివైజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహ బూబ్ షేక్,ప్రధాన కార్యదర్శి సత్యం,మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదనా చారి,మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ, నర్సాపూర్ ఇంచార్జ్ నారా చెరువు నరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు జగ్గముకుందం,మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూ రుసంజీవయ్య,టివైజెఎఫ్ ఉమ్మడి పాత్రికేయులు పాల్గొన్నారు.

## విజయవంతంగా భారత బంధు



తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై4: ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో నర్సింహులపేట మండలంలో గురువారం భారత్ బంద్ విజయవంతం నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు నిరసనగా, నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు చేయాలని, నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన ఐక్య కమిటీ పిలుపు మేరకు నర్సింహులపేట ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఆవుల దిలీప్ కుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలో మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలను బంద్ నిర్వహించారు.ఈ బంద్ కి యూత్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్ లో భాగంగా పాఠశాలలు బంద్ నిర్వహించిన అనంతరం విద్యార్థులు ఏకమై మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎన్టీఏ ని రద్దు చేయాలని, నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని నినాదాలు చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఆవుల దిలీప్ కుమార్, చిర్ర సతీశ్, రేఖ అనీల్, దోమల యాదగిరి, కాస యాకన్న, శ్రీను, ఉదయ్,సాయి ప్రకాష్ మహేష్,తిరుపతిలు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సత్సంబంధాలు కొనసాగాలని అందుకే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం పని చేయాలనే ఆకాంక్షతో కేంద్రమంత్రులను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లా మన్నారు.కేంద్రమంత్రులు సానుకూలంగాస్పందించినట్లు చెప్పారు.

**మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష పదవి బాల్ ఏఐసీసీ పరిధిలో...**

మంత్రి వర్గ విస్తరణపై తాను ఎప్పుడూ తేదీని ప్రకటించలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందని చెప్పారు. తన పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఈ నెల 7న ముగియనున్నాయని, అందుకే కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని ఏఐసీసీ పెద్దలను కోరినట్లు చెప్పారు. ఇప్పుడు ఈ అంశం ఏఐసీసీ కోర్టులో ఉందన్నారు.

# రాజకీయాలకు విరమణ ఉండదు...

**- నిత్యం ప్రజాసేవ లో ఉన్నవారికే మళ్ళీ అవకాశాలు -రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం - మండల ప్రజా పరిషత్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



తొలి అక్షరం/హుస్నాబాద్,జూలై 4:5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న మండల ప్రజా పరిషత్ సభ్యులైన ఎంపిపి ,ఎంపీటీసీ , జడ్పీటీసీ లకు ఎల్క తుర్తి , భీమదేవరపల్లి మండలాల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో వీడ్కోలు ఉండదని నిత్యం ప్రజాసేవ చేస్తూ ప్రజల్లో ఉండేవారికి మళ్ళీ అవకాశాలు వస్తాయనీ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వరకే రాజకీయాలు అని ఎన్నికల తర్వాత ప్రజా సమస్యలు , అభివృద్ధి లక్ష్యంగా పార్టీలకు అతీతంగా పని చేయాలని సూచించారు. పదవి పూర్తైన ప్రజల పక్షాన పోరాడితే ప్రజలే గుర్తించి మీకు సర్పంచ్ ,ఎంపిటిసి ,జడ్పీటిసి లుగా అవకాశం ఇస్తారని తెలిపారు. ప్రజా పరిషత్ సభ్యుల్లో మెజారిటీ మహిళా నేతలే ఉన్నారని వారంతా ఉద్దండ రాజకీయ నేతలుగా ఎదిగారని అభినందించారు. మహిళలకు అధిక సంఖ్యలో సీట్లు వచ్చేలా సోనియా గాంధీ గారు చట్ట సభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్లే సాధ్యమైందని తెలిపారు హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మీ గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ ను పూర్తి చేసి తీరుతామని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ ప్రాజెక్ట్ కు ప్రాధాన్యత గల ప్రాజెక్ట్ లలో పెట్టారని తెలిపారు. గౌరవెల్లి, దేవాదుల ద్వారా నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీళ్ళు అందిస్తామన్నారు. విద్య,వైద్యం , వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తానని నిరుద్యోగ సమస్య లేకుండా ఉండడానికి హుస్నాబాద్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించామని 8 వేల మంది హాజరవగా 5 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనంతరం వన మహోత్సవం లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మొక్కలు నాటారు. నియోజకవర్గంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జడ్పీ చైర్మన్ సుదీర్ కుమార్ , ఎంపిపి లు ,జడ్పీటిసి, ఎంపీటీసీ , స్పెషల్ ఆఫీసర్లు ,ఆర్డీవోలు ఎంపీడీవోలు ,ఏమర్వోలు ,మాజీ సర్పంచ్ లు,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రాక్స్ ఐటీ సొల్యూషన్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు







తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి,జూలై 4: హనుమకొండలోని రంజిత్ రావుల ఏర్పాటు చేసిన రాక్స్ ఐటీ సొల్యూషన్ ను ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇండస్ట్రీస్ కామర్స్ , శాసనసభ వ్యవహార శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విదేశాలలో స్థిరపడ్డ మన తెలంగాణ ప్రాంత వ్యక్తులందరూ ముందుకు వచ్చి ఇక్కడ నగరాలలో మీ యొక్క వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నానని, హనుమకొండలోని రంజిత్ రావుల ఏర్పాటు చేసిన రాక్స్ ఐటీ సొల్యూషన్ ను ప్రారంభిస్తూ రావుల తన సొంత ప్రాంతం తన సొంత జిల్లా అనే ఆలోచన చేసి అమెరికాలో స్థిరపడి వ్యాపారం చేస్తూ ఇక్కడ స్థానికులకు సహాయం చేయాలని లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారని ఇది చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ హైదరాబాదులోనే వ్యాపారం చేస్తూ అక్కడే స్థిరపడాలని ఉద్దేశంతో కాకుండా వరంగల్ నగరం కూడా చదువులకు కేంద్రంగా విజ్ఞానానికి నిలయంగా అనేక కళాశాలకు పుట్టినిల్లుగా నిలిచిందని ఇక్కడ ఉన్న మానవ వనరులు అమెరికా లేదా ఇతర ప్రదేశాలకు వెళ్లకుండా వారి ఇంటి వద్దనే సాఫ్ట్వేర్ ఉద్యోగాలు కల్పించాలని ఉద్దేశంతో ఇక్కడే చిన్న సూక్ష్మ మధ్య తరహా ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగానికి పెద్దపీట వేయాలని ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యంలో భాగంగానే వరంగల్ ,ఖమ్మం, కరీంనగర్ ,నిజాంబాద్ లాంటి నగరాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. ఇక్కడ సంస్థలు ఏర్పాటు చేసే వారికి పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. ఇక్కడ ఉన్న విమానాశ్రయ నిర్మాణం పెండింగ్ లో ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే సమస్యను పరిష్కరించి విమానాశ్రయం ఏర్పాటు చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అనుమకొండ వరంగల్ లలో సాఫ్ట్వేర్ రంగానికి పరిమితం కాకుండా ఇక్కడ ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలు ముఖ్యంగా టెక్స్టైల్ పరిశ్రమకు సంబంధించి నా వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి తెలిపినట్లు చెప్పారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించిన పాలసీని మా ప్రభుత్వం తీసుకొ స్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ తర్వాత వరంగల్ కు ప్రాధాన్యతను ఇస్తామని ఏ విధంగా హైదరాబాదును అభివృద్ధి చేసా మో అంతకంటే మెరుగ్గా ఇక్కడ అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వపరంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగా లను భర్తీ చేయడానికి టీజీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తామని, అలాగే ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి కల్పన చేస్తామని అన్నారు. వరంగల్ పశ్చిమ నియో జకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాక్స్ ఐటి సొల్యూషన్స్ స్థాపకులు రంజిత్ రావుల, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# పురుగుల మందే రైతన్నలకు పెరుగన్నం అయ్యే:హరీశ్ రావు



తొలి అక్షరం/హైదరాబాద్/జూలై 4:రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు నిత్యకృత్యం అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. పురుగుల మందే రైతన్నలకు పెరుగన్నం అయ్యే దుర్భర పరిస్థితులను ఏడు నెలల కాంగ్రెస్ పాలన మళ్లీ తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల ఒక రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలితే, తన సమస్యకు పరిష్కారం చూపడం లేదనే ఆవేదనతో తాజాగా సిఎం సొంత జిల్లాలోనే ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనలు మరువక ముందే ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం, ఆలియా తండాలో మరో రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలేందుకు సిద్ధమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వానికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ, పట్టెడన్నం పెట్టే రైతుల సంక్షేమం పట్ల లేదని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మ్ముంటే అసెంబ్లీని రద్దు చేయండి: సిద్దరామయ్యకు ఎడియూరప్ప సవాలు

తొలి అక్షరం/బెంగళూరు,జూలై 4:కర్నాటక అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు బిజెపి అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్ప సవాలు విసిరారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపి 140 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గురువారం బిజెపి రాష్ట్ర ప్రత్యేక కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కర్నాటక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నిరుపయోగ హామీలు, ధన బలం, కండబలాన్ని వ్యతిరేకించారని, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని గెలిపించారని చెప్పారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని, అప్పుడే మీ పరిస్థితి ఏమిటో మీకు తెలుస్తుందని ఎడియూరప్ప అన్నారు. కర్నాటక అసెంబ్లీ సంఖ్యబలం 224 కాగా లోక్‌సభ స్థానాల సంఖ్య 28. లోక్‌సభ ఎన్నికలలో బిజెపి-జెడిఎస్ కూటమి 19 సీట్లు గెలుచుకుందని, 142 అసెంబ్లీ సెగ్మెంట్లలో బిజెపి మెజారిటీ సాధించిందని ఎడియూరప్ప తెఇపారు.కేవలం ఏడాది క్రితం 134 స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, పలువురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో కాంగ్రెస్ వెనుకబడి పోయిందని ఆయన తెలిపారు. ఏడాదిలోనే కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిందనడానికి ఇదే నిదర్శనమని ఆయన చెప్పారు. అవినీతికి పాల్పడుతూ, ప్రజాశ్రేయస్సును విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని ఆయన చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ధన, భుజబలాన్ని పట్టించుకోకుండా ప్రధాని నరేంద్ర మోడీపై విశ్వాసాన్ని చూపారని ఆయన చెప్పారు.



## పాస్ పోర్ట్ లాస్ట్ ప్రకటన

నా పేరు దత్తాత్రేయలు దేశంశెట్టి ఎస్/ఓ లేట్ నరసింహ రావు నేను గత కొద్దీ రోజుల క్రితం కొత్తపేట నుంచి ఆల్కపురి కాలనీ నాకు హౌస్ షిఫ్ట్ చేస్తున్న సమయంలో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోవటం జరిగింది.నేను నా పరిసర ప్రాంతాల్లో వెతికిన నాకు పాస్ పోర్ట్ దొరకలేదు.

**నా పాస్ పోర్ట్ నెంబర్ : ఎ291755**

నేను ప్రస్తుతం H. NO: 11-13-552,రోడ్డు NO: 18, మసీద్ దగ్గర,ఆల్కపురి కాలనీ,సరూర్ నగర్,రంగా రెడ్డి జిల్లా : 500035 నందు నివాసం ఉంటున్నాను.దయచేసి ఎవరికైనా నా పాస్ పోర్ట్ దొరికిన యెడల పైన తెలిపిన అడ్రస్ కు పంపగలరు.అలాగే నా ఫోన్ నెంబర్ : 8374379962

## పాస్ పోర్ట్ లాస్ట్ ప్రకటన

నా పేరు శోభ రాణి నర్రా డబ్ల్యూ/ఓ వెంకటేశ్వర రావు నర్రా.నేను గత కొద్దీ రోజుల క్రితం హాఫిజ్ పేట నుంచి మియాపూర్ కు హౌస్ షిఫ్ట్ చేస్తున్న సమయం లో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోవటం జరిగింది.నేను నా పరిసర ప్రాంతాల్లో వెతికిన నాకు పాస్ పోర్ట్ దొరకలేదు.

**నా పాస్ పోర్ట్ నెంబర్ : L6529609**

నేను ప్రస్తుతం ఫ్లాట్ NO : 401,H - బ్లాక్,అపర్ణ సీరినే పార్క్, మసీద్ బండ రోడ్డు,కొండాపూర్ శేరిలింగంపల్లి నందు నివాసం ఉంటున్నాను.దయచేసి ఎవరికైనా నా పాస్ పోర్ట్ దొరికిన యెడల పైన తెలిపిన అడ్రస్ కు పంపగలరు.అలాగే నా ఫోన్ నెంబర్ : 96184 52115

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ తహాశీల్దార్ రాజీవ్ రెడ్డి



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై4:**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను డిప్యూటీ తహశీల్దార్ రాజీవ్ రెడ్డి పంపిణీ చేశారు.100 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించినట్లు తెలిపారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు వెంటనే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని డిప్యూటీ తహశీల్దార్ రాజీవ్ రెడ్డి అన్నారు.ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ నిత్యానందం,అశోక్,టౌన్ అధ్యక్షుడు మిన్ హజ్,ఖాజా పాషా సర్ఫరాజ్,ఖాయ్యుం,బెన్యూ ఎర్ర ఆనంద్ గంగా నాయక్,ఖాజా గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మధుకర్ రెడ్డీ తండ్రి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన జర్నలిస్టులు

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై4:** నర్సింహులపేట మండలం జయపురం గ్రామ వాసి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యాకూబ్ రెడ్డి (85) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా గురువారం జయపురం గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు జలగం శేఖర్,ఉపాధ్యక్షులు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్,గజ్జల వినోద్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు తాటికొండ సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ భాగ్య రావు మరణం టీవైజేఎఫ్‌కు తీరని లోటు

**- టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సంజీవ్ సైదులు),జూలై4:** సంగారెడ్డి జిల్లా డాకూర్ గ్రామానికి చెందిన భాగ్య రావు కొంతకాలంగా జర్నలిస్టుగా టీవైజేఎఫ్ నాయకుని గా పనిచేస్తూ అకాల మరణం చెందడం యూనియన్ కి తీరని లోటని టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు,టీవైజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పివి.ప్రభాకర్ రావు అన్నారు.గురువారం ఎన్ టీఎం 963 న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ భాగ్య రావు స్వగరమునమైన డాకూర్ లో జరిగిన అంతక్రియలకు జితేందర్ రావు హాజరయ్యారు.భాగ్య రావు భౌతిక కాయంపై పూల దండను వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ తాపాన్ని ప్రకటిస్తూ ఎల్లప్పుడూ ఏ ఆపద వచ్చినా తమ యూనియన్ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీవైజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చాపల సత్యం,నాయకులు నాగరాజు,శ్రీనివాస్,అర్జున్, టి.సంగమేశ్వర్, లోకేష్,రాజు, సంగమేశ్వర్,పలువురు రాజకీయ నాయకులు మృతుని స్నేహితులు పాల్గొన్నారు.

## నారాయణ పార్థివదేహానికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూపాల్ నాయక్



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై4:**చెన్నారవుపేట మండలకేంద్రంలోని లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీమాజీ సీనియర్ నాయకుడు మంద నారాయణ అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులు వారి స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసినివాళ్లుఅర్పించారు.అనంతరంవారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్ మాజీ సర్పంచ్ మాధారపు భాస్కర్ భద్రు నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు ప్రభాకర్ రావు సోమయ్య మందవేణు,మల్లం వేణు సప్పిడి నరేష్ తాడెం ప్రభాకర్ కుక్కల అశోక్ జక్కుల సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి




**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై4:** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని వనదుర్గా ప్రాజెక్టులో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన కథనం ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన బర్ల రాజు (28) ఓ ఛానల్ రిపోర్టర్ గా పని చేస్తున్నాడు.గురువారం మిత్రులతో కలిసి ఏడుపాయలకు వచ్చాడు.దర్శనం అనంతరం ఆలయ సమీపంలోని ఘనపురం ఆనకట్ట వద్దకు వెళ్లి స్నేహితులు ప్రాజెక్టుపై ఉండగా రాజు స్నానం చేసేందుకు నీటిలోకి దిగాడు.స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు.అక్కడే ఉన్న స్నేహితులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలించగా నీటిలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతుడి తల్లి బూదెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## కల్తీ కల్లుతో ఇద్దరు యువకుల మృతి బంధువుల ఆరోపణ

**- ఘటనపై పూర్తి దర్యాప్తు చేపట్టాలని కోరుతున్న యువకుల తల్లిదండ్రులు - శ్రవణ్‌కు తలకొరివి పెట్టిన తల్లి**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై4:** నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మద్యం, కల్లు సేవించి మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటుచేస్తుంది.యువకుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల జూన్ 10న ఓ బర్త్ వేడుకలలో ముగ్గురు యువకులైన బోగోజు శ్రావణ్, షేక్ రహీం, తాడూరి ఉపేంద్ర చారి మరియు కొంతమంది యువకులు కలిసి వేడుకలు నిర్వహించి అనంతరం కల్లు, మద్యం సేవించినట్లు యువకుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కరుగా తీవ్ర అస్వస్థతకు గురికాగా సరిగ్గా వారం రోజుల వివిధ ఆస్పత్రులు చికిత్స అందిస్తూ హైదరాబాద్ యశోద హాస్పిటల్ కు అక్కడి డాక్టర్ల సలహా మేరకు నిమ్స్ హాస్పటల్ కు తరలించారు. బుధవారం హైదరాబాదులో చికిత్స పొందుతూ బోగోజు శ్రవణ్ (25), గురువారం షేక్ రహీమ్ (24) మృతి చెందాడు. మరో యువకుడైన తాడూరి ఉపేంద్ర చారి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తల్లిదండ్రులు, గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తి దర్యాప్తు చేపట్టాలని గ్రామస్తులు తల్లిదండ్రులు కోరుతున్నారు. బోగోజు శ్రవణ్ తల్లి జయప్రద ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.




## సాగుచేస్తేనే రైతు భరోసా సాయం అందించాలి

**- ఆదర్శ రైతు కూస సుదర్శన్**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై4:** చెన్నారావుపేట మండల కేంద్రంలో పి ఏ సి ఎస్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగాముఖ్యఅతిథి గావిచ్చేసిన డి సి ఓ సంజీవరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుబంధు రైతు భరోసాపై ఎన్ని ఎకరాలకు పరిమితి కి మించి భరోసా ఇవ్వాలనే దానిపై రైతులు తమ సలహాలు సూచనలు అభిప్రాయాలుచెప్పాలని అన్నారు. రైతు కూస సుదర్శన్ మాట్లాడుతూ. గత ప్రభుత్వహయాంలోరియల్ ఎస్టేట్ వెంచర్లకు పడావుబడ్డ చెరు వు శిఖం భూములకు సాగుకు పని పనికిరాని భూములకూడా ధరణి యొక్క అక్రమ పట్టాలకు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నారైలకు వందల ఎకరాలు ఉన్న రైతులకు కూడా రైతుబంధు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని నట్టేట ముంచి అప్పుల పాలు చేసి భ్రష్టు పట్టించింది అని అన్నారు.ఇప్పుడుకాంగ్రెస్.ప్రభుత్వం నిజమైన రైతులకు వాస్తవ సాగుభూ మికి మాత్రమే పెట్టుబడిసాయం రైతుభరోసా10ఎకరాలలోపు రైతులకు మరియు కౌలు రైతులకు వర్తింపచేయాలి.భూమి కౌలుకు ఇచ్చిన యజమానికి భరోసా పథకాన్నినిలిపి వేయాలి.పంట వేసి సాగు చేసిన వారికే ఆర్థిక సాయం అందించాలిఅన్నారు.

## దశదిన కర్మకు హాజరైన జిల్లా మాజి గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు**



**తొలి అక్షరం/మరిపెడ,జూలై4:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజు పల్లి గ్రామంలో పానుగంటి లక్ష్మి ఇంటివల స్వర్గస్తులవగా దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించిన మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత్ రావు మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రాయపర్తి మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు గ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ సాయి సురేష్ మాజీ సర్పంచ్ ఆనంద్ శ్రీనివాస రెడ్డి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై4:** మాజీమంత్రి ఎర్రబెల్లి దయన్న 68వ జన్మదిన సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని 60 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ వారికి సంయుక్తంగా అందించిన తొర్రూర్ మండల పట్టణ బీఆర్ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు దయన్న అభిమానులు అలాగే మధ్యాహ్నం రవి టెంట్ హౌస్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం చేకిలేలా మణిరాజ్ తూర్పాటి రవి ఆధ్వర్యంలో నిర్వహించగా పెద్ద ఎత్తున దయన్న అభిమానులు పాల్గొని ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు తొర్రూర్ మండల ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తొర్రూర్ మండల జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి కౌన్సిలర్ ఏన్నమనేని శ్రీనివాసరావు ధరావత్ జై సింగ్ కర్నే నాగరాజు వీరభద్రరావు వీరారెడ్డి చెకిలేల మణిరాజ్ తూర్పాటి రవి పేర్ల జంపా భూసానీ ఉప్పలయ్య రాయిశెట్టి వెంకన్న రాయిశెట్టి ఉపేందర్ మంగళ పెల్లి ఆశయ మహంకాళి భూపతి వెంకట్ రెడ్డి జనార్దన్ రాజు పులి వెంకన్న భీమా నాయక్ సురేష్ అరుణ్ తొర్రూరు మండల పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు మంగళంపల్లి వినయ్ యర్రం రాజు పల్లె యాకన్న ఆవుల ఉపేందర్ బొమ్మల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీల పదవి విరమణ కార్యక్రమం

**- ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్**

**తొలి అక్షరం/దంతాలపల్లి,జులై4:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో దంతాలపల్లి మండల పరిషత్ ఆధ్వర్యంలో ఎంపీపీ, ఎంపీటీసీల పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ పాల్గొన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ ఉమా,పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ఓలాద్రి మల్లారెడ్డి,అన్ని గ్రామాల ఎంపీటీసీలు, ఎంపీడీఓ,ఎంపీఓ,అన్ని గ్రామాల కార్యదర్శులు, స్పెషల్ ఆఫీషర్లు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య వర్ధంతి

**- చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించిన యాదవ కులస్థులు**



**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై4:** సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జి ఎం పి ఎస్ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి యాదవులంతా నివాళులర్పించారు. అనంతరం జిఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందుల బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అనేక ఉద్యమాలు జరిగాయి కానీ 19వ శతాబ్దంలో ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన పోరాటమే సాయుధ పోరాటం. ఈ సాయుధ పోరాటంలో తొలి అమరుడు నైజాం తూటాలకు నేలరాలిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అన్నారు. తెలంగాణలో నిజాం విరంకుశ పాలన నుండి విముక్తి పొందడానికి అలుపెరుగని పోరాటం చేసిన మహావీరుడు అని కొనియాడారు. 50 ఏళ్లు నిండిన యాదవులకు ఆసరా పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన యాదవులకు రూపాయలు 10 లక్షల ఎక్స్గ్రేసియా ప్రకటించాలన్నారు. ఉత్సాహం అర్హత కలిగి ఉన్న యాదవులకు గొర్రెల పెంపకానికి రాయితీతో కూడిన రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. గొర్రెలు మేకలు వేయడానికి ప్రతి గ్రామంలో 100 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామ సొసైటీలకు అందించాలి.ప్రధాన కూడళ్లలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిఎంపిఎస్ గౌరవ సలహాదారులు కందుల శ్రీశైలం యాదవ్, కుమ్మరి రామ్మూర్తి యాదవ్, కొమ్మనబోయిన సుభాష్ యాదవ్, కుమార్ యాదవ్, యాకరాజు యాదవ్, వీరన్న యాదవ్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్న లేకున్నా పేద ప్రజలకోసం పనిచేస్తా...

**- మాజీ ఎంపీపీ ఈదురు రాజేశ్వరి**




**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై4:** పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని,ప్రజలకు ప్రతిరోజు అందుబాటులో ఉంటానని ఈదురు రాజేశ్వరి ఐలయ్య మాజీ ఎంపీపీ రాజేశ్వరి అన్నారు.నాటి తెలంగాణ ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన పెద్దవంగర మండల పరిషత్ తొలి ఎంపీపీగా అవకాశం కల్పించినా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిట్యాల గ్రామ ప్రజలు మరియు భావోజి తండా కిష్టు తండా ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేస్తున్న విషయం గుర్తుకు చేసారు ఎంపీపీగా విజయవంతంగా పదివికాలం పూర్తి ఐనా సందర్భంగా మాట్లాడుతు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో నాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో హయంలో గ్రామాల అభివృద్ధికి నూతనంగా సీసీరోడ్లు, తండాలకు, గ్రామాలకు బీటీ రోడ్లు,రైతు వేధికలు,శ్మశాన వాటికలు, మన ఊరు మన బడి, అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు, మండల మహిళా గ్రామ సమైక్య భవనాలు, ఎమ్మార్వో ఆఫీస్ భవన నిర్మాణం, కస్తూరిభా గాంధీ పాఠశాల నిర్మాణం, గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు, ట్రాలీలు కొనుగోలు చేసి తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, రైతుబంధు, యాదవులకు గొర్ల పంపిణీ, రైతు భీమా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు,బీసీ బందు,పకృతి వనాలు లాంటి ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా కరోనా సమయంలో ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సహాయం చేయడమే కాకుండా మహిళాలకు కుట్టు మిషన్లను ఇవ్వడం ద్వారా సంతోషంగా ఉందని అన్నారు.మండల పరిషత్ సభలు, ప్రభుత్వ కార్యక్రమలను సమర్థవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులందరికీ,జిల్లా అధికారులకు మరియు మండల అధికారులకు, ప్రజలకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రుల అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలియచేసినారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై4:** రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.తొర్రూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రైతు భరోసా రుణమాఫీ అమలు చేస్తామని తెలిపార ఆగష్టు 15 లోపు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ చెయ్యటం గొప్ప నిర్ణయమని తెలిపారు ఈ సమావేశాలల్లో పాల్గొన్న పలువురు పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ ఐదెకరాల నుండి పదెకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి రైతు భరోసా పథకం అందేలా చూడాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా మరికొందరు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందేలా చూడాలని కోరారు వాస్తవంగా సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు సహాయం చేసి రైతు భీమాను కొనసాగించేలా చూడాలని కోరారు అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తమ సూచనలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ ఎంపీపీ తూర్పాటి అంజయ్య జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు, రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి తాళం పగులగొట్టి చోరీ




**తొలి అక్షరం/ పాపన్నపేట, జూలై4:** మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి ఇంట్లో చోరీ చేసిన సంఘటన గురువారం వెలుగు చూసింది.ఎస్సై నరేష్ కథనం మేరకు కుర్తివాడకు చెందిన ముప్పారం గంగయ్య మంగళవారం భార్యతో కలిసి ఊరికి వెళ్ళాడు.తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టబడి ఉంది, ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందర చేసి,ఇంట్లో నుండి రూ. రెండు లక్షల రూపాయల నగదు, రెండు తులాల బంగారం, 50తులాల వెండి వస్తువులు ఎత్తుకెళ్లారు. ఘటన స్థలాన్ని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై నరేష్ సందర్శించారు.వివరాలు ఆరా తీశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వెంకటేశ్వరుని హుండీ లెక్కింపు

**-మొత్తం ఆదాయం ఒక లక్ష -పరిశీలకురాలు నందనం కవిత**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై4:** మండల కేంద్రంలోని కపిల గిరి కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి హుండీని లెక్కించినట్లు దేవాదాయ శాఖ పరిశీలకురాలు శ్రీమతి నందనం కవిత తెలిపారు. గురువారం ఐదు హుండీలకు గాను మొత్తం రూ.1,00,340 రూపాయల ఆదాయం వచ్చిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, అర్చకులు నందనాచార్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థినీ, విద్యార్థులకు సమగ్రి పంపిణీ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై4:** తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన కిన్నెర గురవయ్య కిన్నెర సంతోష్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం వారి స్వగ్రామ్ మడిపల్లి కంటేపాలెం విద్యార్థిని విద్యార్థులకు సమగ్రి పంపిణీ పుస్తకాలు పెన్నులు నోటుబుక్సు పలకలు వాటర్ బాటిల్ కట్షిప్ కంపాస్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి దాత విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహించాలని ఈతరం విద్యార్థులు ముందు తరానికి ప్రయోజకులు ఐతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ మడిపల్లి కంటెపాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఐడి కార్డుల పంపిణీ




**తొలి అక్షరం/మరిపెడ,జూలై4:** మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలో నేడు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో నూతన సభ్యులకు మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మూడు విజయకుమార్,నాగేష్,ఉదయ్ ఆధ్వర్యంలో నూతన ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు రమేష్, మధుసూదన్,రోషిని,సరస్వతి,నీలా శ్రీను,నరేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం అవగాహన సదస్సులో పాల్గొన్న రావుల హరీష్ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై4:** గూడూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చల్లా లింగారెడ్డి అధ్యక్షణ జరిగినటువంటి రైతు భరోసాపథకం అమలు విధానాన్ని రైతుల సూచనలు సలహాల మేరకు ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వాల మాదిరిగా రైతులను మోసం చేసే పరిస్థితి లేదు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా కచ్చితంగా అందుతుందని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి,కత్తి స్వామి,నెక్కొండ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ప్రాథమిక సహకార సంఘ పాలక వర్గంలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై4:** తొర్రూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భూమి కోసం భుక్తికోసం జాతి విముక్తి కోసం ప్రాణాలు ఒడ్డిన తెలంగాణ ముద్దుబిడ్డ దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణాధ్యక్షుడు రాజశేఖర్ పెదగాని సోమయ్య కాదండి అచ్చిరెడ్డి కిషన్ మహేందర్ వెంకన్నలు పాల్గొన్నారు.

# భౌతిక కయాలకు నివాళులు

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై4:** నెల్లికుదురు మండల కేంద్రంలో కోలా లచ్చుమ్మ ఎర్రబెల్లి గూడెం సొసైటీ తండా బిలావత్ గోవింద్ నాయక్ ఇద్దరు మరణించగా వారి భౌతిక యాలకు నెల్లికుదురు మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, వారితోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషన్ రావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ మాజీ సర్పంచ్ బండారి మల్లయ్య మండల మాజీ ఎంపీ టీసీ గుగులోతు నరేష్ మండల ఉపాధ్యక్షులు హెచ్ మల్లేష్ రత్తి రామ్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ అశోక రెడ్డి గుండెబోయిన అశోక్ గుగులోతు చంద్రు కోలా యాకయ్య తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.



# హార్దిక్ పాండ్యా నామస్మరణతో దద్దరిల్లిన వాంఖడే.. ఛీకొట్టిన నోళ్ల నుంచే జేజేలు!




టీ20 ప్రంచకప్ గెలిచిన టీమిండియాకు ముంబై అభిమానులు ఘన స్వాగతం పలికారు. ప్రపంచకప్‌తో గురువారం తెల్లవారుజామున స్వదేశానికి చేరిన టీమిండియా ఆటగాళ్లు..ముందుగా దేశప్రధాని నరేంద్ర మోదీని కలిసారు. ఆయనతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. టీమిండియా ప్రపంచకప్ విజయాన్ని ఉద్దేశిస్తూ బీసీసీఐ ముంబైలో జైత్రయాత్రను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.వర్షం కారణంగా ఈ జైత్రయాత్ర కాస్త ఆలస్యం కాగా.. అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రపంచకప్ సాధించిన రోహిత్ సేనను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దాంతో ముంబైలోని రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. మెట్రో, బస్, రైల్వే స్టేషన్లు అభిమానులతో నిండిపోయాయి.వాంఖడే స్టేడియానికి వెళ్లే రోడ్లన్నీ బ్లాక్ అయ్యాయి. విపరీతమైన ట్రాఫిక్ జామ్ కారణంగా భారత ఆటగాళ్లు కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ టాప్ బస్ కూడా ముందుకు కదల్లేని పరిస్థితి నెలకొంది. ప్రపంచకప్ గెలిచిన ఆటగాళ్లకు బీసీసీఐ వాంఖడే స్టేడియంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. దాంతో ముంబై మైదానం అభిమానులతో కిక్కిరిసిపోయింది.ప్రస్తుతం వాంఖడే స్టేడియం హార్దిక్ పాండ్యా నామస్మరణంతో దద్దరిల్లుతోంది. రెండు నెలల క్రితం ఇదే మైదానం వేదికగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు చేపట్టిన హార్దిక్ పాండ్యాను అభిమానులు దారుణంగా అవమానించారు. రోహిత్ శర్మను కాదని ముంబై సారథ్య బాధ్యతలు తీసుకున్నాడని గేలి చేశారు. టోర్నీ ఆసాంతం అతన్ని ఎగతాళి చేశారు. దాంతో హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు.ఐపీఎల్ 2024 సీజన్‌లో దారుణంగా విఫలమైనా.. ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటాడు. సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో చివరి ఓవర్‌ను కట్టుదిట్టంగా వేయడంతో పాటు కీలక వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతోనే ముంబై అభిమానులు హార్దిక్ పాండ్యాకు జేజేలు పలుకుతున్నారు. ట్రోలింగ్ చేసినందుకు తమను క్షమించాలని ప్లకార్డ్స్ కూడా ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా నామస్మరణానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# మహారాష్ట్ర అసెంబ్లీకి ఇండియన్ క్రికెటర్స్..




భారత జట్టు ఇటీవలే వరల్డ్ కప్ గెలవాలి అన్న కలను సహకారం చేసుకుంది. అప్పుడెప్పుడో 2011లో ధోని కెప్టెన్సీ లో గెలిచినవన్డే వరల్డ్ కప్ తప్పా ఇప్పటివరకు టీమిండియా మరో వరల్డ్ కప్ ఎవరిని గెలవలేకపోయింది అన్న విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే ప్రతిసారి కూడా టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగుతూ అదరగొట్టాలని ప్లాన్ చేస్తూ ఉంటుంది టీమిండియా. కానీ మొదట్లో బాగా రాణించినప్పటికీ కీలకమైన మ్యాచులలో మాత్రం తడబడుతూ చివరికి ఇంటిదారి పడుతూ వచ్చేది.గత ఏడాది జరిగిన వన్డే వరల్డ్ కప్ లో దాదాపు కప్పు గెలిచినంత పని చేసిన టీమిండియా.. ఫైనల్ లో ఓడిపోయి నిరాశపరిచింది. అయితే 2024 %%20వరల్డ్ కప్ ఎడిషన్ లో మాత్రం అదరగొట్టేసింది టీమిండియా. ఈ క్రమంలోనే అదిరిపోయే ప్రదర్శన చేస్తూ జైత్రయాత్రను కొనసాగించింది. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా వరల్డ్ కప్ టైటిల్ని ముద్దాడింది. దీంతో టీమిండియా ప్రదర్శన పై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. మరి ముఖ్యంగా భారత జట్టు కప్పు గెలవడంపై ఇండియాలో సంబరాలు అంబరాన్ని అంటాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎంతో మంది రాజకీయ నాయకులు కూడా భారత ఆటగాల ప్రతిభ పై ప్రశంసలు కురిపిస్తూ నజరానాలు కూడా ప్రకటిస్తున్నారు.అయితే ఇక ఇటీవలే వరల్డ్ కప్ ట్రోఫీతో స్వదేశానికి చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు ముంబైలో ప్రస్తుతం రోడ్ షో నిర్వహించారు అన్న విషయం తెలిసిందే. అయితే ఇక టి20 వరల్డ్ కప్ గెలిచిన భారత క్రికెటర్లకు మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి ఆహ్వానం అందింది అన్నది తెలుస్తుంది. ఆ రాష్ట్రానికి చెందిన రోహిత్ శర్మ సూర్య కుమార్ యాదవ్ శివం దుబే యశస్విజైస్వాల్ అసెంబ్లీకి వెళ్లి సీఎం ఏక్ నాథ్ షిండేని కలిసే అవకాశం ఉందట ఇక ఇతర క్రికెటర్లను సైతం ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పటికే సత్కరించారు అన్న విషయం తెలిసిందే. కాగా దాదాపు 17 ఏళ్ల గ్యాప్ తర్వాత టి20 ఫార్మాట్లో భారత జట్టు టైటిల్ గెలవగలిగింది.

# రోహిత్.. పిచ్ మట్టి రుచి ఎలా ఉంది?: మోదీ



**ఇంటర్నెట్‌డెస్క్:** టీ20 ప్రపంచకప్ సాధించిన విజయోత్సాహంతో స్వదేశంలో అడుగుపెట్టింది టీమ్ఇండియా. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ప్రత్యర్థి దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బ కొట్టిన ఆటగాళ్లకు అపూర్వ స్వాగతం లభించింది.ప్రత్యేక విమానంలో దిల్లీలో దిగిన రోహిత్ సేన.. నేరుగా ప్రధాని మోదీ నివాసానికి వెళ్లారు. అందర్నీ ఆప్యాయంగా పలకరించిన ప్రధాని.. టూర్ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ప్రపంచకప్ సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. క్లిష్టపరిస్థితుల్లో ఒత్తిడిని ఎలా తట్టుకున్నారంటూ వాకబు చేశారు.ఒక్కొక్కర్నీ సరదాగా పలకరిస్తూ.. పలు ప్రశ్నలతో నవ్వులు పూయించారు. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత సంతోషం పట్టలేకపోయిన రోహిత్.. గ్రౌండ్‌లో అలాగే బోర్లా పడుకొని లేచి.. ఆ తర్వాత పిచ్‌పై ఉన్న చిన్న మట్టిని రెండుసార్లు నోట్లో వేసుకున్న సంగతి తెలిసిందే. దీన్ని గుర్తు చేసుకున్న ప్రధాని ‘ రోహిత్.. మట్టి రుచి ఎలా ఉంది?’ అంటూ ప్రశ్నించారు. ఫైనల్ మ్యాచ్‌లో ప్రారంభంలోనే భారత్ కీలక వికెట్లు కోల్పోయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముందుగానే క్రీజులోకి వచ్చి మంచి స్కోరు చేయడం ఎలా అనిపించిందని అక్షర్ పటేల్‌ను అడిగారు. సాధారణంగా ఆరేడు స్థానాల్లో బ్యాటింగ్‌కు దిగే అక్షర్ పటేల్.. ఫైనల్ మ్యాచ్‌లో మూడో డౌన్‌లో క్రీజులోకి వచ్చి ఒక ఫోర్, 4 సిక్సర్ల సాయంతో 47 కీలక పరుగులతో రాణించాడు.ఫైనల్ మ్యాచ్‌లో చివరి ఐదు ఓవర్లలోనే విజయం తారుమారైంది. దక్షిణాఫ్రికా 30 బంతుల్లో 30 పరుగులు చేయాల్సిన స్థితిలో టీమ్ ఇండియా అభిమానులంతా దాదాపు ఆశలు వదులుకున్నారు. ఆ దశలో బంతి అందుకున్న బుమ్రా తక్కువ పరుగులు ఇచ్చి సఫారీ బ్యాటర్ల మీద ఒత్తిడి పెంచాడు. ఆ ఓవర్ వేసే సమయంలో బుమ్రా మనసులో ఏం మెదిలిందో! అంటూ మోదీ వాకబు చేశారు. టోర్నీ సాంతం హార్దిక్ పాండ్య ఆటతీరుపై ఆరా తీసిన ప్రధాని.. దక్షిణాఫ్రికా 16 పరుగులు చేయాల్సిన తరుణంలో చివరి ఓవర్ ఒత్తిడిని ఎలా తట్టుకున్నావ్?అని ప్రశ్నించారు. బౌండరీ లైన్ వద్ద అద్భుతమైన క్యాచ్‌తో.. భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన సూర్యకుమార్‌ను అభినందిస్తూ.. ఆ ఏడు సెకన్ల సమయాన్ని మోదీ మళ్లీ గుర్తు చేసుకున్నారు. ప్రధాని ప్రశ్నలకు ఆటగాళ్లు ఎంతో ఉత్సాహంగా సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

# కోహ్లీ, రోహిత్‌లకు.. బీసీసీఐ స్పెషల్ ట్రీట్?




దాదాపు 13 ఏళ్ల నుంచి భారత క్రికెట్ ప్రేక్షకులు అందరూ ఎంతో నిరీక్షణగా ఎదురు చూస్తున్న కల ఎట్టకేలకు నెర వేరింది. ప్రతిసారి అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నప్పటికీ టీమిండియాను దురదృష్టం వెంటాడుతూనే ఉంది.ఎందుకంటే మొదటి మ్యాచ్ నుంచి అద్భుతమైన ప్రదర్శన చేస్తూ దూసుకు%జ%పోతున్న టీమ్ ఇండియా కీలకమైన నాకౌట్ మ్యాచ్ లలో మాత్రం దురదృష్టం వెంటాడి చివరికి ఓటమి పాలై ఇంటి బాట పడుతూ వస్తుంది.దీంతో ప్రతి సారి కప్పు గెలుస్తుంది అని ఎంతో ఆశగా ఎదురుచూసిన అభిమానులందరికీ కూడా నిరాశ ఎదురవుతుంది అన్న విషయం తెలిసిందే. కాగా ఇక ఇటీవల జరిగిన టి20 వరల్డ్ కప్ 2024 ఎడిషన్ లో మాత్రం టీమిండియా అనుకున్నది సాధించింది ఎలాంటి తప్పిదాలు చేయకుండా పక్క ప్రణాళికతో పరిధిలోకి దిగిన టీమిండియా.. ఒక్క ఓటమి కూడా లేకుండా ఫైనల్ వరకు దూసుకు వెళ్ళింది. ఇక నువ్వా నేనా అన్నట్లుగా హెూరా హెూరీగా జరిగిన ఫైనల్ పోరులో అటు సౌత్ ఆఫ్రికాని ఓడించి టైటిల్ విజేత కనిపించింది.వరల్డ్ కప్ టైటిల్ దక్కిన దానికంటే శుభ సందర్భం మరొకటి లేదు అని భావించిన టీమ్ ఇండియా సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు తమ అంతర్జాతీయ టి20 కెరియర్ రిటైర్మెంట్ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు అన్న విషయం తెలిసిందే. అయితే ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మవిరాట్ కోహ్లీలకు బీసీసీ స్పెషల్ ట్రీట్ ఇచ్చింది అనేది తెలుస్తుంది టీమిండియా ప్లేయర్లు ఢిల్లీ నుంచి ముంబైకి ప్రయాణించే విస్తారా విమానానికి కోహ్లీ జెర్సీ నెంబర్ 18 రోహిత్ జనసేన 45 ఉండేలా యూకే 1845 నెంబర్ కేటాయించింది. ఇలా ఈ విమానాన్ని వారిద్దరికీ అంకితం చేసింది కాగా ముంబైకి చేరుకున్న తర్వాత టీమిండియా ఆటగాళ్లకు ఘన స్వాగతం లభించింది అని చెప్పాలి.

# టీమ్ ఇండియా విక్టరీ పరేడ్




**ముంబై:** వాంఖేడ్ స్టేడియం వైపు వెళ్లడానికి దారే లేకుండా పోయింది. క్రికెట్ అభిమానులతో కిక్కిరిసి పోయింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టి20 ప్రపంచ కప్ తో చేసే పరేడ్ చూడ్డానికి జనం కిక్కిరిసిపోయారు.ఫైనల్‌లో టీమ్ ఇండియా, దక్షిణాఫ్రికా జట్టును ఏడు పరుగుల తేడాతో ఓడించింది.టీమ్ ఇండియా ఛార్టెడ్ ఫ్లయిట్ ద్వారా నేడు ఉదయం 6.20 గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. ఆ ఛార్టెడ్ విమానాన్ని బిసిసిఐ ఏర్పాటు చేసింది. కాగా టీమ్ ఇండియా ఓపెన్ టాప్ బస్ లో వాంఖడే స్టేడియం చేరుకుంది.
ఈ పరేడ్ చూడడానికి ఎంట్రీ ఫ్రీ.

# బుమ్రా కొడుకును ఆడించిన మోదీ




టీమ్ ఇండియా స్టార్ పేసర్ బుమ్రా తన కుటుంబంతో సహా ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా బుమ్రా కొడుకు అంగద్‌ను మోదీ ఎత్తుకుని కాసేపు ఆడించారు.ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు టీమ్ ఇండియా క్రికెటర్లు విరాట్ కోహ్లీ, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ కూడా మోదీతో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.టీ20 -2024 ట్రోఫీని గెలుపొంది స్వదేశానికి తిరిగివచ్చిన భారత జట్టును ప్రధాని మోదీ కలుసుకొని ప్రతి ఒక్కరినీ అభినందించారు. విశ్వవిజేతల కుటుంబాలను కలుసుకొని వారితో సందడిగా గడిపారు. ఈక్రమంలో 2023 ఫైనల్‌లో ఓడిపోయినప్పుడు మోదీ టీమ్ఇండియాను కలిసి ఆటగాళ్లలో స్థైర్యాన్ని నింపిన సన్నివేశాన్ని నెటిజన్లు గుర్తుచేసుకుంటున్నారు. ఓటమిలోనూ, గెలుపులోనూ మోదీ టీమ్‌కు తోడుగా ఉన్నారని ట్వీట్స్ చేస్తున్నారు.మరోవైపు బార్బడోస్‌లో ఉన్న భారత క్రికెటర్లు ఎయిర్ ఇండియా విమానంలో భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఆ ఫ్లైట్ నెవార్క్ నుంచి ఢిల్లీ రావాల్సినదని, చివరి నిమిషంలో క్యాన్సిల్ చేసి ఆటగాళ్ల కోసం బార్బడోస్‌కు మళ్లించారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా చేయలేదని సోషల్ మీడియాలో వాపోయారు. దీంతో సీరియస్ అయిన తమకు సమగ్ర నివేదికను అందించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది.

# రోహిత్ - కోహ్లీ బదులు వీళ్లే.. ఇంట్రెస్టింగ్‌గా మూడో ప్లేయర్ స్థానం?

**ఇంటర్నెట్ డెస్క్:** ‘రోహిత్ - కోహ్లీ వీడ్కోలు.. మరి ఆ స్థానాల్ని భర్తీ చేసే ఆ ఇద్దరు ఎవరు?’ అంటూ ఈనాడు.నెట్ తీసుకొచ్చిన పోల్‌కు విశేష స్పందన వచ్చింది.ఒకరోజు పాటు జరిగిన ఓటింగ్‌లో ఊహించిన ఫలితాలే వచ్చాయి. అయితే మూడో స్థానం కోసం జరిగిన హెూరాహెూరీ ఓటింగ్‌లో వచ్చిన అభిప్రాయాలు ఆసక్తికరంగా ఉన్నాయి.టీమ్ ఇండియాలో కింగ్ కోహ్లీ, హిట్ మ్యాన్ రోహిత్ వారసత్వాన్ని శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ ముందుకు నడిపిస్తారని పాఠకులు అభిప్రాయపడ్డారు. వీరిద్దరి తర్వాత ఎవరు అనేది తెలిపే మూడో స్థానం కోసం కేఎల్ రాహుల్, అభిషేక్ శర్మ మధ్య నువ్వా నేనా అనేలా పోటీ నడిచింది. ఆఖరికి యువ ఓపెనర్ అభిషేక్‌కే మూడో స్థానం దక్కింది.ఎవరికి ఎంత శాతం ఓట్లు వచ్చాయంటే?యశస్వి జైస్వాల్ - 66.7 శాతం శుభ్‌మన్ గిల్ - 58.3, అభిషేక్ శర్మ- 24.7,కేఎల్ రాహుల్- 21.7, రుతురాజ్ గైక్వాడ్- 17.9, ఇషాన్ కిషన్- 5.5, సాయి సుదర్శన్- 4.1, దేవదత్ పడిక్కల్ - 1



# సమంత-నాగచైతన్య డైవర్స్ వెనుక చిరంజీవి హస్తం.. తెలుస్తే షాక్!



2010లో విడుదలైన.. ఏమాయ చేసావే సినిమా షూటింగ్ సెట్స్.. మీద మొదటిసారిగా కలుసుకున్నారు నాగచైతన్య, సమంత.చాలాకాలం మంచి స్నేహితులుగా ఉన్న వీళ్లు.. ఆ తర్వాత ప్రేమలో కూడా పడ్డారు. కొంతకాలం డేటింగ్ కూడా చేసిన ఈ జంట.. 2017లో పెళ్లి చేసుకున్నారు.టాలీవుడ్ లో ఉన్న సెలబ్రిటీ జంటలలో.. నాగచైతన్య సమంతలకి.. ఎక్కువ మంది ఫ్యాన్స్ ఉండేవాళ్ళు. వాళ్ళిద్దరి ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ.. మాత్రమే కాక ఆఫ్ స్క్రీన్ కెమిస్ట్రీకి కూడా అభిమానులు ఫిదా అవుతూ ఉండేవాళ్లు. కానీ పెళ్లయిన నాలుగేళ్లకే.. 2021లో ఈ జంట విడాకులు ప్రకటించింది.అసలు ఎంతో అన్యోన్యంగా ఉండే ఇద్దరు విడాకులు.. ఎందుకు తీసుకున్నారు అనేది.. ఇంకా ఒక మిస్టరీగానే మిగిలిపోయింది. నాగచైతన్య, సమంత మళ్ళీ కలిస్తే బాగుంటుందని ఇప్పటికీ చాలామంది అభిమానులు అనుకుంటూ ఉంటారు. అయితే వీళ్ళిద్దరూ విడాకులు తీసుకోవడానికి..మెగాస్టార్ చిరంజీవి కూడా ఒకరకంగా కారణం అని.. కొందరు కామెంట్లు చేస్తున్నారు.సమంత పెళ్లయిన తర్వాత మొదటగా నటించింది.. రామ్ చరణ్ సరసన రంగస్థలం సినిమాలోనే. నిజానికి ఆ సినిమా ఆఫర్ సమంతకి వెళ్ళకముందు.. చిత్ర బృందం మొదట కొంచెం సంకోచించిందట. అప్పుడే పెళ్లి చేసుకున్న హీరోయిన్.. పైగా అక్కినేని ఇంటి కోడలు.. అని మొదట చిత్ర దర్శక నిర్మాతలు ఆమెను వద్దు అని కూడా అనుకున్నారట.అప్పుడే మెగాస్టార్ చిరంజీవి రంగంలోకి దిగారు. పెళ్లయితే ఏమైంది? హీరోయినే కదా. వెళ్లి కథ చెప్పండి నచ్చితే చేస్తుంది లేకపోతే తానే.. నో చెప్తుంది కదా.. అని చిరంజీవి చెప్పారట. చిరు అలా చెప్పిన తర్వాతే చిత్ర బృందం సమంతను.. కలిసి కథ చెప్పారు. ఇక సమంతకి తన పాత్ర బాగా నచ్చేసి వెంటనే ఓకే చెప్పేసింది.రంగస్థలం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో ఆమెకు బోలెడు ఆఫర్లు.. వచ్చి పడ్డాయి. ఆమె క్రేజ్ బాగా పెరిగిపోయి ది ఫ్యామిలీ మ్యాన్ లో కూడా నటించే అవకాశం వచ్చింది. అయితే అందులో ఉన్న బోల్డ్ సన్నివేశాల కారణంగానే..మొట్టమొదటిసారిగా నాగచైతన్య సమంతలకి మధ్య గొడవ అయిందని అదే విడాకులు దాకా వెళ్ళింది అని ఇప్పటికీ చాలామంది చెబుతూ ఉంటారు. ఒకవేళ అది నిజం అయితే.. చిరంజీవి కూడా నాగచైతన్య, సమంతల విడాకులకి పరోక్షంగా కారణం అవుతారు. దీంతో నాగచైతన్య సమంతల.. విడాకులలో చిరంజీవి హస్తం కూడా ఉంది.. అని ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.







# రకుల్‌ప్రీత్ రెడ్ హాట్ లుక్.. మడోన్నా అలలతో ఆట.. మేకప్‌తో మాళవిక!

సముద్ర అలలతో ఆడుకుంది మడోన్నా సెబాస్టియన్. ఓ బీచ్ వద్ద దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది.రెడ్ కలర్ డ్రెస్సులో ఫొటోషూట్‌లో పాల్గొంది రకుల్‌ప్రీత్ సింగ్.ఆ స్టిల్స్ పోస్ట్ చేస్తూ.. హాట్ అని అర్థం వచ్చేలా ఎమోజీలు (హాట్ పెప్పర్) జోడించింది.మాళవికా శర్మ తన మేకప్‌నకు సంబంధించిన లుక్ పంచుకుంది. ఇలా మరికొందరు సినీ తారలు సోషల్ మీడియా వేదికగా పంచుకున్న ఫొటోలు చూసేయండి..రకుల్

# సమాజ క్షేమం కోసం పవన్ కళ్యాణ్ సూర్యారాధన



విజ్ఞానాభివృద్ధికీ, సుఖ సంతోషాలకు, క్షేమానికి ప్రత్యక్ష భగవానుడైన శ్రీ సూర్య భగవానుని ఆరాధించడం భారతీయ సంస్కృతిలో భాగం అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు.ఆరోగ్యానికి సూర్యారాధన ఎంతో అవసరమని చెబుతూ 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అనే సూక్తిని ఆయుర్వేద నిపుణులు కూడా ప్రస్తావిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని ఆకాంక్షిస్తూ సూర్యారాధాన ఆచరిస్తున్నారని ఆయన టీం వెల్లడించింది. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పూజాదికాలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వారాహి ఏకాదశ దిన దీక్షలో ఉన్నారు, ఇందులో భాగంగా సూర్యారాధన చేశారు.దీక్షా బద్ధుడైన పవన్ కళ్యాణ్ ఆదిత్య యంత్రం ఎదుట ఆశీనులై వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యక్ష భగవానుడిని ఆరాధించారు. వేద మంత్రోక్త సూర్య నమస్కార ప్రకరణం గావించారు. పవన్ కళ్యాణ్ నిత్యం సూర్య నమస్కారాలు చేసేవారు కానీ వెన్ను సంబంధిత ఇబ్బందితో కొద్ది కాలంగా సూర్య నమస్కారాలు చేయడం సాధ్యం కావడం లేదు. అందుకు ప్రతిగా సూర్య నమస్కారాలకు సంబంధించిన మంత్ర సహిత ఆరాధనను నిర్వర్తించారని తెలుస్తోంది. బ్రిటిష్ పాలకుల ప్రభావంతో ఆదివారం అంటే సెలవు దినంగా మారిపోయింది కానీ మన సంస్కృతిలో ఆదివారానికి విశిష్టత ఉంది. రవి వారం అని పిలిచే ఆ రోజు సూర్యుడిని ఆరాధించి పనులకు శ్రీకారం చుట్టేవారు, అందుకే ఆదివారాన్ని కృషి వారం అని కూడా అనవచ్చని వేద పండితులు తెలిపారు. వారాహి దీక్ష, సూర్యారాధనలు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్ శర్మ, హరనాథ శర్మ, వేణుగోపాల శర్మల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.

# సీఎం రేవంత్‌రెడ్డి సూచనపై స్పందించిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్




**హైదరాబాద్:** సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిపై తెలుగు చలన చిత్ర పరిశ్రమ అవగాహన కల్పించాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనపై తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి స్పందించింది.డ్రగ్స్, సైబర్ నేరాలను అరికట్టే విషయంలో తమ వంతు బాధ్యతగా చలన చిత్ర పరిశ్రమ.. ప్రభుత్వానికి అండగా ఉంటుందని టీఎఫ్‌సీసీ అధ్యక్షుడు దిల్ రాజు, కార్యదర్శులు కె.ఎల్.దామోదర ప్రసాద్, కె.శివప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు."ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినప్పుడు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన విషయాలపై సానుకూలంగా స్పందించారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణపై సినీ రంగ ప్రముఖులు, సినిమా థియేటర్ యాజమాన్యాలు తమ వంతుగా కృషి చేయాలన్నారు. ఇలాంటి విషయాల్లో గతంలోనూ చిత్ర పరిశ్రమ ముందుండి ప్రభుత్వానికి అండగా నిలబడింది. చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన నటులు, దర్శకులు, నిర్మాతలు, పంపిణీదారులు, థియేటర్ల యాజమాన్యాలు.. డ్రగ్స్, సైబర్ నేరాలు అరికట్టే విషయంలో తమ వంతు బాధ్యతగా వ్యవహరిస్తాయి. ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలియజేస్తున్నాం. దీనిపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తాం" అని పేర్కొన్నారు.

# అమ్మాయిలను ఆ ఒక్క ప్రశ్న అడగొద్దు: శ్రుతి హాసన్

**ఇంటర్నెట్ డెస్క్:** సినిమాలతో బిజీగా ఉంటూనే అభిమానులతో ముచ్చటిస్తుంటారు నటి శ్రుతి హాసన్. తాజాగా ఇన్‌స్టాలో తన ఫాలోవర్స్‌తో చిట్‌చాట్ నిర్వహించారు.ఇందులో భాగంగా శ్రుతి 'ప్రేమ'కు అర్థం చెబుతూ.. అది ఒక అద్భుతమైన భావన అన్నారు. మన జీవితాల్ని నడిపించేది ప్రేమేనని.. ప్రతి ఒక్కరూ తాము చేసే పనిని ప్రేమించాలని సూచించారు. పెళ్లి గురించి కొందరు ప్రశ్నించడంపై కాస్త అసహనం వ్యక్తంచేశారు.మీరు పెళ్లెప్పుడు చేసుకుంటారని ఓ నెటిజన్ అడగ్గా.. 'నేను చేసుకోను సర్' అని ఫన్నీ రిప్లై ఇచ్చారు. మీకు కాబోయే భాగస్వామి ఎలా ఉండాలనుకుంటున్నారని మరో అభిమాని ప్రశ్నించగా.. 'ఇది 2024.. అమ్మాయిలను ఇలాంటి ప్రశ్నలు అడగడం ఆపేయండి. ఇవి చాలా సిల్లీగా అనిపిస్తాయి. అమ్మాయిలకు ఏది సంతోషాన్నిస్తుందో.. ఆ పనిని చేసుకోనివ్వండి' అని సమాధానమిచ్చారు. ఇకపోతే, ఇటీవల కూడా తనను రిలేషన్‌షిప్‌కు సంబంధించిన ప్రశ్నలు అడగొద్దని శ్రుతి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా?' అని సోషల్ మీడియా వేదికగా ఒకరు ప్రశ్నించారు. దీంతో తనకు ఆ తరహా ప్రశ్నలు నచ్చవంటూనే సింగిలే అని క్లారిటీ ఇచ్చారు శ్రుతి. రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నానన్నారు. దిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో ఆమె ప్రేమలో ఉన్నట్లు నాలుగేళ్ల క్రితం ప్రకటించగా.. ఇటీవలే వీళ్లిద్దరికీ బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం శ్రుతి సినిమాలతో పాటు ప్రైవేటు ఆల్బమ్స్‌తోనూ పలకరిస్తున్నారు. దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో కలిసి 'ఇనిమేల్' అంటూ ప్రత్యేక గీతంతో అలరించారు. అలాగే 'డకాయిట్' , 'చెన్నై స్టోరీ'ల్లో నటిస్తున్నారు. 'సలార్' సీక్వెల్ 'సలార్ 2'లోనూ సందడి చేయనున్నారు.

